# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**31 - గొప్ప విందు**

(The Great Dinner)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి **Bible Stories for Children to Read and Color**

*31 - గొప్ప విందు* (The Great Dinner)



## *31 - గొప్ప విందు* (The Great Dinner)

*లూకా 14:15-24*

ఒక మనుష్యుడు గొప్ప విందు చేసి ధనవంతులైన తన స్నేహితులను అనేకులను ఆ విందు భుజించుటకు ఆహ్వానించెను. అయితే అతని స్నేహితులు రాలేమని చెప్పిరి. ఆవిందు ఎంత గొప్పదో తెలియని ఆ స్నేహితులు తమకు అనేక ఇతర పనులు ఉన్నవని నెపములు చెప్పిరి. అప్పుడు ఆ మనుష్యుడు అనేక మంది పేదవారిని, రోగులను, కుంటివారిని, గ్రుడ్డివారిని ఆ గొప్ప విందుకు ఆహ్వానించెను. వారందరు ఆ విందు భుజించుటకు ఎంతో సంతోషముతో వచ్చిరి. త్వరలోనే భోజన బల్లఅంతా కూడా ప్రజలతో నిండిపోయినది. ఆ విందుకు ఆహ్వానించబడిన తన స్నేహితులగురించి ఆ మనుష్యుడు చాలా బాధపడినాడు. కాని తనకు అనేకమంది క్రొత్త స్నేహితులు దొరికినందుకు అతడు ఎంతో సంతోషించినాడు.

యేసు తనతో పరలోకములో ఇప్పుడు ఎల్లప్పుడు నివాసము ఉండుటకు ఆయన మనలనందరిని ఆహ్వానించున్నాడు. యేసు యొక్క గొప్పవిందు ఏదనగా పాపక్షమాపణ అనుగ్రహించి, నిత్యజీవమును ప్రసాదించుటయే.

ప్రార్థన

దయగల ప్రభువా! నీవు మాకొరకు సిద్ధపరచిన నిత్యజీవమను పరలోక భోజన బల్ల ఆహ్వానమును అంగీకరించుటకు నీ పరిశుద్ధాత్మద్వారా మమ్మూలనందరిని బలపరచమని వేడుకుంటున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

ప్రకటన 3:20 "ఇదిగో, నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నాస్వరము విని తలుపు తీసిన యెడల నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము."

# బైబిల్ లోని జీవులు

## సింహాము



సింహాములు చాలా బలమైన మరియు అందమైన జంతువులు. అవి ఎంతో ప్రమాదకరమైనవి ముఖ్యముగా ఆకలి వేసినప్పుడు. సింహాము పుష్టిగా ఒకసారి భుజించిన తరువాత అది కొన్ని దినముల వరకు ఏమి తినకుండా ఉండగలదు. ఆకలి వేయనప్పుడు తన తోటి జంతువులతో కలసి నీరుకూడా త్రాగును వాటిని ఏమాత్రము వేటాడదు వాటికి హాని చేయదు.

ఇది ఈ కథలోని భోజనమునకు రాని ప్రజలవలె ఉన్నది. వారు ఈ లోకములో తమకు సమృద్ధిగా కలిగి యున్నారు గనుక వారు వచ్చి భోజనము చేయుటకు ఏమాత్రము ఇష్టపడుటలేదు. అందువలన దేవుడిచ్చు వాటికొరకు ఆకలిగొనియున్న ఇతరులు పూర్తిగా నింపబడిరి.

# సామెతలు 9:1-6

## జ్ఞానము మరియు బుద్ధిహీనత

9 జ్ఞానము తన నివాసమును కట్టుకొనెను. దానికి
ఏడు స్తంభములను ఆమె నిలబెట్టెను. 2ఆమె
(జ్ఞానము) భోజనం సిద్ధం చేసి, ద్రాక్షారసమును కలిపి,
భోజనమును బల్లపై ఉంచెను. 3అప్పుడు ఆమె
(జ్ఞానము) తన సేవకులను, ప్రజలను నగరములోని
ఎత్తయిన స్థలమునకు తనతో పాటు తినుటకు ఆహ్వా
నించెను. కొండ మీదికి వచ్చి, ఆమెతో కూడ భోజనం
చేసేందుకు మనుష్యులను ఆహ్వానించుటకు తన సేవ
కులను ఊళ్లోనికి పంపింది. 4"నేర్చుకోవాల్సిన అవసరం
ఉన్న మనుష్యులారా, మీరు రండి" అని ఆమె చెప్పింది.
బుద్ధిహీనులను కూడా ఆమె పిలిచింది. 5"నా జ్ఞాన
భోజనం ఆరగించండి, రండి. నేను చేసిన ద్రాక్షారసం
తాగండి. 6మీ పాత బుద్ధిహీన పద్ధతులు విడిచి పెట్టండి.
మీకు జీవం ఉంటుంది. తెలివిగల మార్గాన్ని అనుస
రించండి" అని ఆమె చెప్పింది.

Translated by CLCI Bible College - Nidubrolu